ప్రజాశక్తి

గురువారం 1 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎంపీ అభ్యర్థులపై ముమ్మర కసరత్తు!

- వైసిపి నుంచి నరసరావుపేట అభ్యర్థిగా అనిల్‌కుమార్
- బాపట్ల బరిలో రావెల శాంతిజ్యోతి?
- గుంటూరుకు మేయర్ మనోహర్ నాయుడు పేరు పరిశీలన
- టిడిపిలో కొనసాగుతున్న అన్వేషణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అనిల్‌కుమార్

సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరుతున్న రావెల కిషోర్‌బాబు దంపతులు

మనోహర్ నాయుడు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక వైసిపి చేస్తున్న కసరత్తు కొలిక్కి వస్తోంది. వైసిపి అధిష్టానం బుధవారం రాత్రి తాడేపల్లి నుంచి విడుదల చేసిన జాబితాలో నర్సరావుపేట లోక్‌సభ అభ్యర్థిగా నెల్లూరు ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ పేరును ఖరారు చేశారు. బిసి సామాజిక తరగతికి చెందిన అనిల్‌కుమార్‌ను ఎంపిక చేయడం ద్వారా పల్నాడు జిల్లాలో వైసిపికి ఉన్న పట్టును మరింత పెంచుకునేందుకు అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. లావు శ్రీకృష్ణదేవరాయులు వైసిపి నుంచి తప్పుకున్న తరువాత పలువురి పేర్లు తెరపైకి వచ్చినా చివరికి బీసీలకు ఇవ్వాలని సిఎం జగన్ గట్టిగా నిర్ణయం తీసుకున్నారు. ఇందులో 2లో



గుంటూరు నిరాహార దీక్షల్లో మాట్లాడుతున్న కుసుమకుమారి

బకాయిల కోసం యుటిఎఫ్ నిరాహార దీక్షలు

ప్రభుత్వం మొండి వైఖరిని వీడకుంటే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి తగదని, ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్.కుసుమకుమారి, పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. బకాయిల చెల్లింపు కోసం, ఓపిఎస్ సాధన కోసం గుంటూరు కలెక్టరేట్ ఎదుట బుధవారం రిలే నిరాహార దీక్ష చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్‌లో నాలుగు రోజులు నిర్వహించే రిలేదీక్షలను యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి ప్రారంభించారు. దీక్షల్లో కూర్చున్న వారికి పూలమాలలేశారు. ఈ సందర్భంగా గుంటూరు దీక్షలో కుసుమకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పొదుపు చేసుకున్న డబ్బులు తిరిగి తీసుకోవటానికి రోడ్లు ఎక్కి అడ్డుక్కోవాల్సి వస్తోందన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసిపోయి 6 నెలలు గడిచినా కనీసం ఐఆర్ కూడా ప్రకటించకపోవటం, ఇవ్వాల్సిన డిఎలు ఇవ్వకపోవటం, ఉద్యోగులకు అన్యాయం చేయటమేనని అన్నారు. సమస్య పరిష్కారం కోసం పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎ.ఎల్.శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.దౌలా, జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, యు.రాజశేఖర్‌రావు, జి.వెంకటేశ్వరరావు, కేథార్‌నాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ బసవేశ్వరరావు పాల్గొన్నారు. 2లో

నరసరావుపేట దీక్షలో ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

మిర్చికి పెరిగిన గిరాకి

- ఒకేరోజు 1.32 లక్షల టిక్కీలు రాక
- ఇతర ప్రాంతాల వ్యాపారుల ఆసక్తి
- యార్డులో కొనసాగుతున్న రద్దీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో రద్దీ కొనసాగుతోంది. వారం రోజులుగా యార్డుకు పెద్ద ఎత్తున సరుకు వస్తోంది. ధరలు కూడా గత వారం కంటే క్రమంగా పెరుగుతున్నాయి. రెండ్రోజుల్లో క్వింటాళ్‌కు సగటున రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు పెరిగినట్టు చెబుతున్నారు. కర్నూలు, ప్రకాశం, పల్నాడు, కృష్ణా, నంద్యాల జిల్లాల నుంచి ఎక్కువగా సరకు వస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి బుధవారం 1,32,165 టిక్కీలు రాగా పాత నిల్వలతో కలిపి 1,28,340 టిక్కీలు అమ్ముడుపోయాయి. 76,406 టిక్కీలు నిల్వ ఉన్నాయి. సోమవారం నుంచి నిత్యం లక్ష టిక్కీలకుపైగా 2లో

మాట్లాడుతున్న చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీత

టెక్స్‌టైల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత

ప్రజాశక్తి-గుంటూరు

టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులు ఈ కోర్సులను ఎంచుకోవటం ద్వారా తక్షణం ఉపాధి పొందవచ్చని రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత అన్నారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్స్ కోర్సులపై అవగాహన కోసం విద్యార్థులకు బుధవారం నిర్వహించిన వర్క్‌షాపులో కె.సునీత, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కె.సునీత మాట్లాడుతూ ఆశాజనకమైన అవకాశాలను దృష్టిలో పెట్టుకుని టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. టెక్స్‌టైల్స్ రంగంలో విస్తారమైన అవకాశాలను చెబుతూ వివిధ కోర్సులను కూడా అన్వేషించాలని సూచించారు. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ఇతర రంగాల్లో తొలగింపుల సవాళ్ల నేపథ్యంలో వస్త్ర పరిశ్రమలో విద్యార్థులకు తక్షణ ఉద్యోగం అందుబాటులో ఉందన్నారు. టెక్స్ టైల్స్‌లో భవిష్యత్తుకు గేట్‌వే అయిన ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సుల కంటే టెక్స్‌టైల్ కోర్సులను అభ్యసించటం వల్ల వెంటనే ఉద్యోగాలు 2లో

కోల్డ్ స్టోరేజీ ప్రమాద ఘటనలో పంట దగ్ధమైన

బాధిత రైతులు తమ వివరాలను వారంలోగా ఇవ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రమైన దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదంలో పసుపు పంటను నష్టపోయిన రైతులు తమ వివరాలను వారం రోజుల్లోగా దుగ్గిరాలలోని వ్యవసాయా మార్కెటింగ్ కార్యదర్శికి లేదా తెనాలి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు కార్యదర్శికి గాని అందించాలని దుగ్గిరాల మార్కెటింగ్ యార్డు సెలక్షన్ గ్రేట్ సెక్రటరీ 2లో

భారీగా తహశీల్దార్ల బదిలీ

7 లో

8 లో

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మణరావు

పోటీ పరీక్షల్లో ప్రతి మార్కూ కీలకం

గంజాయిని పట్టించిన ప్రమాదం

పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు - 98 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి - యడ్లపాడు

ద్విచక్ర వాహనాలపై గంజాయిని తరలిస్తున్న యువకులు రోడ్డు ప్రమాదానికి గురై పట్టుబడ్డారు. వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పీలేరు నుండి శివ, శంకర్ అనే ఇద్దరు యువకులు రెండు ద్విచక్ర వాహనాలపై బస్తాలను పెట్టుకుని తెలంగాణకు వెళ్తున్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం వద్ద హైవేపై వీరి వాహనాలు రెండూ ఒకదానికి ఒకటి తగిలి అదుపు తప్పి పడిపోయాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారొచ్చి పరిశీలించారు. వారివద్దున్న బస్తాలను పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి 98 కిలోలని సమాచారం. చిలకలూరిపేట రూరల్ సిఐ పి.శ్రీనివాసరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న బి.పద్మావతి

బాలల హక్కుల పరిరక్షణ కోసం పర్యటన

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

బాలల హక్కుల పరిరక్షణ, వారి శ్రేయస్సును కాంక్షించేలా ప్రభుత్వ శాఖలు ప్రణాళికాయుత అడుగులు వేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని స్పందనన హాలులో వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హాస్టళ్ల వార్డెన్లు, పలు శాఖల అధికారులతో ఆమె బుధవారం సమీక్షించారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తోందని, బాలల హక్కుల ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై రాష్ట్ర వివరిస్తామన్నారు. డ్రాపౌట్స్, హాజరు సరిగా లేకపోవడంపై దృష్టి సారించాలన్నారు. పలు అంశాలపై డిఆర్‌ఒ వినాయకం, డీఈఓ శామ్యూల్ వివరించారు.

గంగాధర్ యాదవ్‌ను సత్కరిస్తున్న అరవిందబాబు, బ్రహ్మయ్య

టిడిపి బీసీ సెల్ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా కొక్కెర గంగాధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధిగా నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలేనికి చెందిన కొక్కెర గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ బుధవారం తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబును గంగాధర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర్ యాదవ్‌ను అరవిందబాబు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ మీడియా రంగం నుండి రాజకీయాల్లోకి వచ్చిన తనకు సమాజంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన ఉందని, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. బీసీ సమస్యల పరిష్కారానికి, టిడిపి గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు. గంగాధర్ యాదవ్‌ను సత్కరించిన వారిలో టిడిపి నాయకులు కె.బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి కె.కోటిసుబ్బారావు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.సింహాద్రి యాదవ్, డి.నరసింహారావు, దుర్గా గణేష్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

జగనన్న కాలనీల పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ గ్రామ సచివాలయాల్లో ప్రారంభించినట్లు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని గొడవర్రు గ్రామ సచివాలయంలో ఏడుగురి స్థలాలను రిజిస్ట్రేషన్ చేశామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సబ్ రిజిస్టర్ సయ్యద్ భాషిద్, సచివాలయ కార్యదర్శి జి.రమాకాంత్‌రెడ్డి, విఆర్‌ఒ డి.అరుణ కుమారి పాల్గొన్నారు.



అధికారంలోకి వచ్చాక పదవులతో గౌరవిస్తాం

టిడిపి శ్రేణులతో డాక్టర్ అరవిందబాబు

ప్రజాశక్తి - నరసరావుపేట

కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తనూ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. టిడిపి గెలుపు కోసం 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటి' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణులతో టిడిపి మండల అధ్యక్షులు బి.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. అరవిందబాబు మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోను ప్రజలందరికీ చేర్చాలని, టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. అంకితభావంతో పని చేసిన ప్రతిఒక్కరికీ పార్టీ అధికారంలోకి వచ్చాక పదవులతో గౌరవిస్తామని అన్నారు. దొంగ ఓట్ల తొలగింపు, కొత్త ఓట్ల చేర్పును వేగవంతం చేయాలని చెప్పారు. సమావేశంలో నాయకులు జి.కోటేశ్వరరావు, బి.పెరయ్య, పి.రామిరెడ్డి, జి.పెద్దిరెడ్డి, పి.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు

టెక్స్‌టైల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

పొందవచ్చని వివరించారు. ఈ రంగంలో డిమాండ్‌కు తగినట్టు అభ్యర్థులు లేని కారణంగా చాలా వరకు ఉద్యోగాలు మిగిలిపోతున్నాయని చెప్పారు. అవగాహన లేని కారణంగానే చాలామంది టెక్స్ టైల్ కోర్సులను అభ్యసించలేకపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమలు 18,507 చిన్నవి, 147 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. టెక్స్‌టైల్ కోర్సులు అభ్యసించటానికి రాష్ట్రంలో గుంటూరు, మడకశిరలో టెక్స్‌టైల్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాలలు, విజ్ఞాన్‌లో టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ కళాశాల అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదో తరగతి పాసైన తరువాత టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమో చేసే అవకాశం ఉంటుందని, దీనికి ఏపీ పాలిసెట్ ద్వారా ఫిబ్రవరి, మార్చిలో నోటిఫికేషన్ జారీ చేస్తారని అన్నారు. అర్హత సాధించి సీటు వస్తే ప్రభుత్వ ఫీజుతో ఉచితంగా కోర్సును అభ్యసించవచ్చని, అర్హత మార్కులు రాని వారు సైతం సొంత ఫీజు చెల్లించి కోర్సులో చేరవచ్చని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జౌళి రంగ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులే కాకుండా టెక్స్‌టైల్, ఇతర కోర్సుల గురించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన కల్పించాలన్నారు. వర్క్‌షాపులో ప్రభుత్వ టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపల్ కె.మహమ్మద్, టెక్స్‌టైల్ అసోసియేషన్ ప్రతినిధులు రఘురామిరెడ్డి, జోతిర్మయి, టెక్స్ టైల్స్ మాజీ గ్రూప్ జనరల్ మేనేజరు బి.వెంకటేశ్వర్లు, ఏటీఈ ఎంటర్ ప్రైజెస్ సెల్స్ మేనేజరు ఎమ్‌డీ ఖాదీర్‌ఖాన్, అవర్స్ టెక్స్‌టైల్ డైరెక్టర్ ఎన్.నాగేశ్వరరావు కోర్సులు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ అడిషల్ డైరక్టర్ ఏవీ పటేల్, జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు పాల్గొన్నారు.

మిర్చికి పెరిగిన గిరాకి

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నాయి. ఒకేసారి ఎక్కువ టిక్కీలు రావడంతో యార్డు ప్రాంగణమంతా ఎటుచూసినా మిర్చి టిక్కీలు కన్పిస్తున్నాయి.

బుధవారం సాధారణ రకాలు ధర క్వింటాళ్ కనిష్ట ధర రూ.8,500, గరిష్ట ధర రూ.20,200 పలికింది. మేలు రకాల సరుకు కూడా ధరలు తక్కువగానే నమోదయ్యాయి. ప్రధానంగా తేజ, బాడిగ రకాలు కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.21 వేలు పలికాయి. కోల్డ్ స్టోరేజీ సరుకు రావడం బాగా తగ్గింది. యార్డుకు సరుకు ఎక్కువగా వస్తుండటంతో రాష్ట్రం నలుమూలల నుంచి వ్యాపారులు పెద్దసంఖ్యలో వస్తున్నారు. ప్రస్తుతం సరుకు నాణ్యత బాగుండటంతో ఎక్కువ మంది ఏ రోజు కారోజు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉండటం వల్ల రానున్న రెండునెలల్లో సరుకు తక్కువగా వస్తుందన్న భావనతో ఇతర ప్రాంతాల వ్యాపారులు సరుకు కొనుగోలు చేసి కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేయడానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడం వల్ల మూడు కోతల్లో సరుకు తక్కువగా వస్తుందంటున్నారు. అయితే మార్చిలో పచ్చళ్ల సీజన్ ప్రారంభం అయితే మరింత డిమాండ్ ఉండవచ్చునని వ్యాపారులు భావిస్తున్నారు. ఇప్పుడు గరిష్ట ధర రూ.20 వేలు మాత్రమే ఉండటం వల్ల క్వింటాళ్ రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు రిటైల్‌లో అమ్ముకునే అవకాశం ఉండటంతో వ్యాపారులు తమ కొనుగోలు వేగం పెంచారు. కొంతమంది రైతుల నుంచి వ్యాపారులు ఆంక్షలు విధిస్తున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉందని, ఆరబెట్టుకుని తీసుకురమ్మని షరతు విధిస్తున్నారు. యార్డులోనే ఖాళీ స్థలాల్లో ఆరబోసుకుని సాయంత్రం కల్లాగోతాల్లోకి ఎత్తుకోవడం కన్పించింది. ఎండిన కాయలకు ధరలు బాగా వస్తుండటంతో ఎక్కువ మంది తేమ శాతం తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. యార్డులోనే రైతులు బస చేస్తున్నారు. ఒకటి రెండ్రోజులు ఆరబెట్టుకుని సరుకు అమ్మిన తరువాత ఇళ్లకు వెళ్తున్నారు.

బాధిత రైతులు తమ వివరాలను వారంలోగా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గుంటూరు కలెక్టరేట్ నుండి బుధవారం ప్రకటన జారీ అయినట్లు తెలిపారు. బాధిత రైతులు తమ వివరాలతో పాటు కోల్డ్ స్టోరేజ్ వారు జారీ చేసిన బాండు, పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు లోన్, బీమా నకలు కాపీ తదితర వివరాలను ఇవ్వాలని సూచించారు. ఇతర వివరాల కోసం దుగ్గిరాల యార్డు కార్యదర్శి ఫోన్ : 9182361223, తెనాలి మార్కెట్ యార్డు కార్యదర్శి ఫోన్ : 9182361217కు సంప్రదించాలని కోరారు.

ఎంపీ అభ్యర్థులపై ముమ్మర కసరత్తు!

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆయన నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ వైపు మొగ్గు చూపారు.

మరోవైపు మాజీమంత్రి రావెల కిషోర్‌బాబు బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఆయనతో పాటు ఆయన సతీమణి కూడా వైసిపిలో చేరారు. బాపట్ల లోక్‌సభ స్థానం నుంచి నందిగం సురేష్‌ను కాకుండా రావెల సతీమణి శాంతిజ్యోతిని అభ్యర్థిగా ఎంపిక చేయనున్నట్టు తెలిసింది. గుంటూరు లోక్‌సభ నుంచి ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు వెంకట రమణకు అవకాశం ఇస్తారని ప్రచారమవుతోంది. అయితే తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని వారు వెనుకంజ వేయడంతో తాజా జాబితాలో వెంకటరమణ పేరు రాలేదని వైసిపి వర్గాలు తెలిపాయి. వెంకట రమణ పోటీకి ముందుకు రాకపోతే గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడికు అవకాశం ఇస్తారని తెలిసింది. మంచివాగ్దాటి కలిగిన మనోహర్... పవన్ కల్యాణ్‌పై తరచూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా జగన్ సోదరి షర్మిలపైనా ఆయన బుధవారం ఘాటువిమర్శలుచేశారు. కాపులకు అవకాశం ఇవ్వాలని భావిస్తే మనోహర్‌నాయుడు వైపు వైసిపి అధిష్టానం మొగ్గుచూపవచ్చు.

మరోవైపు టిడిపిలో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఇంతవరకు కొలిక్కిరాలేదు. తాజాగా గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకోవడంతో ఆయన స్థానంలో భాష్యం రామకృష్ణ, పెమ్మసాని చంద్రశేఖర్ పేర్లను పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. వైసిపికి రాజీనామా చేసిన లావు శ్రీకృష్ణదేవరాయులు టిడిపిలో చేరతారని ప్రచారమవుతున్నా ఇంకా ఖరారు కాలేదు. ఆయన టిడిపిలో చేరిన తరువాత గుంటూరు లేదా నర్సరావుపేటలో పోటీ చేయించే విషయంలో నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన వైసిపికి రాజీనామా చేసి వారందాటినా ఇంతవరకు ఎటువంటి నిర్ణయమూ తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. జనసేన నుంచి క్రికెటర్ అంబటి రాయుడు పేరు విన్పిస్తున్నా జనసేనకు జిల్లాలో లోక్‌సభ సీట్లు ఇచ్చే అవకాశం లేదంటున్నారు. వైసిపి రెండు ఎంపి స్థానాల్లో సోషల్ ఇంజినీరింగ్ పాటిస్తుండటంతో టిడిపి కూడా పునరాలోచనలో పడ్డట్టు తెలిసింది.

వరికపూడిశెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతోపాటు పనులను సత్వరమే ప్రారంభించాలని ప్రాజెక్టు సాధన కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ కాలేజీలో బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు.

ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి పోటీలను బుధవారం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జెసి, ఆడుదాం ఆంధ్ర నోడల్ ఆఫీసర్ ఎ.శ్యాం ప్రసాద్‌తో కలిసి బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. జిల్లా క్రీడాభివద్ధి శాఖ అధికారి సురేష్, డ్వామా పీడీ జోసఫ్ కుమార్ పాల్గొన్నారు.

బకాయిల కోసం యుటిఎఫ్ నిరాహార దీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు దీక్షలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తారని హామీ ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు వినే తీరికా లేని ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, సిపిఎస్ రద్దు పట్ల స్పష్టమైన వైఖరి విడుదల చేసిన రాజకీయ పార్టీలకు మద్దతు ఉంటుందని అన్నారు. విజయసారథి మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ రద్దవ్వాలన్నా, ఓపిఎస్ అమలు అంశం రాజకీయ ఎజెండాగా మారాలని అన్నారు. దీక్షలో పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, జిల్లా కార్యదర్శులు కె.తిరుపతి స్వామి, టి.వెంకటేశ్వర్లు, నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణ శాఖల బాధ్యులు కె.అరుణ, కె.స్నేహలత, ఎ.చెన్నకేశవ, టి.సుధాకర హరిప్రసాద్, బి.చిన్న హనుమాన్ నాయక్, ఎం.సుందర్రావు, డిఎంఎస్ మూర్తి కూర్చున్నారు. నరసరావుపేట పట్టణ, మండల, నకరికల్లు, రొంపిచర్ల, చిలకలూరిపేట పట్టణ, మండల, నాదెండ్ల, యడ్లపాడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లక్ష రూపాయలు చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వాలంటీరు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మాచర్ల

వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు వారి ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేసే కార్య క్రమంలో కీలక పాత్ర వాలంటీర్లు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పశువేముల వాలం టీరు పండ్ల శ్రీనివాస్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని ఆయన అందజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థిని భ్యూలా

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థిని భ్యూలా అండర్-19 రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో గెలుపొంది బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మేరిమంజుల బుధవారం తెలిపారు. గత నెల 28 నుంచి 30 వరకు భీమవరం డీఎన్‌ఆర్ కళాశాలలో జరిగిన ఈ పోటీల్లో ఆమె ఈ పతకం సాధించిందని అన్నారు. భ్యూలా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన భ్యూలాను, బ్రాంజ్ మెడల్ సాధించిన ఎన్. అనిత, సర్టిఫికెట్లను సాధించిన విద్యార్థినులను, ప్రిన్సిపాల్ మేరిమంజుల,పీడీ మహబూబి,పీఈటీ నసీమ, ఉపాధ్యాయినులు అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సి పాల్ మేరిమంజుల

దొంగతనాల కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి: పలు దొంగతనాలలో నిందితుడిని పట్టణ 3 టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సిఐ రమేష్ బాబు వెల్లడించిన వివరాలు ప్రకారం తణుకు ప్రాంతంలోని తెతలి గ్రామానికి చెందిన పంది మణికంఠ జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ నెల 13న బాలాజీ రావుపేట లో ఆటోమొబైల్ షాపు షట్టర్ పగలగొట్టి రూ.55 వేలు నగదు అపహరించాడు. షాపు యజమాని రఘురామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మణికంఠను బుధవారం అరెస్టు చేశారు. మణికంఠ మరో రెండు కేసులలోనూ నింది తుడిగా పోలీసులు తేల్చారు. అతని నుంచి రూ.25 వేలు నగదు, 13 గ్రాముల బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ప్రతిభా పోటీలకు 300 మంది విద్యార్థులు

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'రాంసా అసోసియేషన్' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు బుధవారం జరిగాయి. వ్యాస రచన, డిబేట్,డ్రాయింగ్,క్విజ్ విభాగాల్లో వివిధ పాఠశాలలు నుండి మొత్తం మూడు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా పోటీల్లో విజేతలకు సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, పెదకూరపాడు మండల విద్యాశాఖాధికారి వై.ప్రసాద్ రావులు క్యాష్ ప్రైజ్, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో రాంసా కన్వీనర్ బి.వెంకటరమణ, సినీ నిర్మాత వి.నాగే శ్వరరావు, ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, రాంసా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, రమణ పాల్గొన్నారు.

బహుమతి ప్రదానం చేస్తున్న వెంకటేశ్వరరావు, వై.ప్రసాద్ రావు

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,32,165
మిర్చి ఎగుమతి	: 1,28,340
మిర్చి నిల్వ	: 76,406

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 20,200
నెం.5	11,000 - 18,800
273	13,500 - 15,000
341	9,500 - 20,000
4884	8,500 - 16,500
సూపర్ 10	14,000 -14,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 21,000
బడిగి	9,000 - 20,000
దేవనూరు డీలక్స్	10,500 - 20,000
తాలుకాయలు	5,000 - 12,500

గోళ్ళపాడు లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని గోళ్ళపాడులో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా మహిళా సాధికారత చేకూరుస్తామన్నారు. దళితులకు సిఎం జగన్ ద్రోహం చేస్తూన్నారని, రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధులు దోచుకున్నారని ఆరోపించారు. దళితులకు చెందిన 27 పథకాలు రద్దు చేశారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో సంపద మొత్తం దోచుకుంటున్నారని ఆరోపించారు. కరెంటు బిల్లులు తొమ్మిది సార్లు పెంచిన ఘనుడిగా చరిత్రలో జగన్ నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో గోళ్ళపాడు టీడీపీ,జనసేన నాయకులు గోపు చిరంజీవి, గోపు శివయ్య, రామిశెట్టి బుజ్జి,గోనుగుంట్ల కృ ష్ణ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ పాల్గొన్నారు.

కన్నాపై దాడి అమానుషం

ప్రజాశక్తి-తెనాలి: మాజీమంత్రి కన్నా లక్ష్మి నారాయణపై దాడి చేయడం అమానుషమని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ అన్నారు. బుధవారం తెనాలి వచ్చిన ఆయన మాట్లాడుతూ తొండపిలో ఆదివారం రాత్రి కన్నా లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణమని, కానీ ప్రత్యక్ష దాడులు సరైన విధానం కాదన్నారు. కన్నా లక్ష్మీనారాయణపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

పొలం దస్తావేజులు పోయినవి

తుళ్లూరు మండలం రాయపూడి గ్రామమునకు చెందిన రాయపూడి రామదాసు s/o వెంకటేశ్వర్లు అను నాకు అబ్బరాజుపాలెం రెవెన్యూలో సర్వే నంబర్ 0.59 లో ఉన్న 0.98 సెంట్లు విస్తీర్ణం కలిగిన పొలంకు సంబందించిన (దస్తావేజు నంబర్ లు 146/1985, 364/1997) ఒరిజినల్ దస్తావేజులు విజయవాడలో గల E - CITY ELECTRONICS షోరూం నుంచి ఆటోలో సి ఆర్ డి ఎ మెయిన్ అఫీస్‌కు వెళుతుండగా పొలం దస్తావేజులు పోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నంబర్ **- 7416855786** కు సంప్రదించ గలరు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు నందు
ఐ.పి. నెం. 63/2023

బిట్వీన్ :
తంగిరాల శ్రీనివాసరావు ... పిటీషనర్
వర్సెస్
1. సోముల చిన నారాయణ 2. గడిగంట్ల కోటయ్య 3. బెల్లం లక్ష్మయ్య 4. కాళంగి శ్రీనివాసరావు శ్రీను 5. కుర్రీ కోటిరెడ్డి 6. గాలి రామారావు 7. నల్లపు పెద వెంకటరెడ్డి 8. కొమ్ము గిరి 9. కొమ్ము మరియదాసు 10. కొమ్ము వెంకటేశ్వర్లు 11. ముట్టిపోడి యేసు 12. చిలకల గురవారెడ్డి
.... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి. పిటీషన్‌లో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్స్‌కు నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదాతేది : 08-02-2024 అయివున్నది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక లాయరు ద్వారా గానీ కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసి వున్నది. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
కోట శ్రీనివాసరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
గురజాల.
సెల్ : 9866469668

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-మాచర్ల

వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేస్తున్న సంక్షేమ పాలనకు మద్దతుగా మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీని వీడి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రాజకీయాలతో పని లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘన చరిత్ర వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ అధికారి పదవీవిరమణ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల ప్రజా పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిషోర్ నేటి తరం ఉద్యో గులకు ఆదర్శమని పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ సాంబిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన రిటైర్మెంట్ ఫంక్షన్ నిర్వహించారు.

N-864 ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

ఇ- ప్రొక్యూర్ మెంట్- టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా, ఈపూరు మండలం, ఈపూరు గ్రామం నందు సర్వే నెం.178-3/1,178-3-2 (1.33 ఎకరాలు)లలో 10,886.36 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్ శీతల గిడ్డంగి నిర్మాణము, మిషినరీ, కండెన్సర్ ట్యాంక్ మరియు మెషినరీ హాలు నిర్మాణము మరియు ఎలక్ట్రికల్, మెకానికల్ వర్క్స్ ఇతర నిర్మాణముల కొరకు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ నెం.01 కొరకు బిడ్స్ దాఖలకు చివరి తేదీ.15-02-2024. సా.3-00 గం.లు. వివరాల కొరకు చూడండి.
www.apeprocurement.gov.in Tender ID 716360
DIPR NO:-1/PACS/CS/IPUR/2023-24 సం/-Chief Executive Officer

దీ గుంటూరు పోస్టల్ & బి.యస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్టు & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.
Regd. No. AMC/GNT/DCO/2014/3431

సంఘ సభ్యులకు విజ్ఞప్తి

పై సంఘము యొక్క ఇద్దరు (2) పాలకవర్గ సభ్యులు రిటైర్ అగు సందర్భంగా ఏర్పడిన ఖాళీల భర్తీకి గాను ఎన్నికలు తేది : 25-02-2024న (ఆదివారం) జరుగును. ఈ ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకొనుటకు అర్హత కలిగిన సభ్యుల జాబితాను సొసైటీ ఆఫీసు నందలి నోటీసు బోర్డులో సభ్యుల పరిశీలన కొరకు తేది : 02-02-2024 నుండి ఉంచబడును. ఈ జాబితాపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో వారు తగిన ఆధారాలతో తేది : 02-02-2024 నుండి 07-02-2024 లోపు సంఘ కార్యాలయము డోర్ నెం. 4-1-33/ఎ, 4వ లైను, లక్ష్మీపురం కమలేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, గుంటూరు-7. ఫోన్ నెం. 0863 - 2221000 నందు పనివేళలలో హాజరై తెలియజేయగలరు.

తేది : **01-02-2024** **బండారు సుబ్బారావు, ఛైర్మన్**

దావా సమను
ఆర్డర్ 5 రూల్ 1 & 5 సి.పి.సి
మహారాజశ్రీ బొబ్బిలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టువారి దివ్యసముఖమునకు
O.S.89/2016

బిట్వీన్ :
గర్భాపు పుష్పారావు ......వాది
అండ్ :
1. గర్భాపు పైడమ్మ (Died)
2. వడ్డి రత్నమ్మ వగైరాలు .....ప్రతివాదులు
To.,
D9. Andukuri Ravanamma, aged 40 years, W/o Balaswamy, Back side Colony of Annapurnamma Market, Prakash Nagar, Narasaravupeta, Guntur Dist.

పై నెంబరు దావాను వాదిగారు మీపై దావా షెడ్యూలు ఆస్తిని పంపకం చేయమని కోరుచూ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 9వ ప్రతివాదైన మీరు కోర్టునోటీసులు బుద్ధి పూర్వకంగా అందుకోనందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా దావా సమను జారీ చేయడమైనది. సదరు దావా విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్ననూ **తేది 19.02.2024న ఉదయం 10-30 గంటలకు** ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై పై దావాలో ప్రత్యుత్తరము తెలియజేయవల్సినదని యీ ప్రచురణ తేదీ నుండి 30 దినములలో రిటన్ స్టేట్‌మెంట్ దాఖలు చేసుకోవలసినదిగా మిమ్ములను యిందు మూలంగా కోరడమైనది. అట్లు కానిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పై కోర్టువారి ఆర్డరుతో
యమ్.ఆనందకుమార్,
బి.ఎ., బి.ఎల్,
బొబ్బిలి. న్యాయవాది, బొబ్బిలి.
తేది: 31.1.2024 సెల్ నెం.9440253243

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ గౌ॥ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఇ.పి. నెం. 47/2021
ఇన్ ఓ.యస్. నెం. 101/2018

బిట్వీన్ :
బొబ్బా పెద పేరయ్య ... డి.హెచ్.ఆర్.
మరియు
1) తాడేపల్లి వెంకట సత్యనారాయణ
(మరణించినందున వారి వారసులు)
2) తాడేపల్లి రాజేశ్వరి
భర్త : వెంకట సత్యనారాయణ(లేటు)
3) తాడేపల్లి రమేష్‌కుమార్,
తండ్రి : వెంకట సత్యనారాయణ(లేటు)
4) తాడేపల్లి మహేంద్రకుమార్
తండ్రి : వెంకట సత్యనారాయణ(లేటు)
5) తాడేపల్లి శ్రీనివాస్
తండ్రి : వెంకట సత్యనారాయణ(లేటు)
2 నుండి 5 వారల నివాసము ఉన్న డోర్‌నెం.2-45, పెదనెమలిపురి గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడుజిల్లా .... జె.డి.ఆర్స్

పై నెంబరు కేసులో జెడిఆర్స్ 2 నుండి 5 వారలపై 1వ వారి ఇల్లు వేలము వేయగా బ్యాంకు బాకీ పోను మిగిలిన పైకము పిడుగురాళ్ళ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్న డబ్బును 2 నుండి 5 వారలకు ఇవ్వకుండా నిలుపుదల చేయమని కోరుచూ పిటీషనరు పై కోర్టులో ఆర్డరు 21 రూరల్ 52 సి.పి.సి. క్రింద పిటీషను దాఖలు చేసి, అనేక పర్యాయములు నోటీసుల నిమిత్తం బత్తా కట్టినప్పటికి పై తెలిపిన 2 నుండి 5 వారలు సదరు గ్రామంలో లేనందువలన మరియు ఎక్కడ ఉంటున్నారో తెలియనందువలన సదరు నోటీసులు సర్వు కాకుండా రిటన్ అయి వచ్చినందున శ్రీ కోర్టువారు జె.డి.ఆర్స్ 2 నుండి 5 వారలకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసుల నిమిత్తం ఆర్డరు జారీ చేసియున్నారు. కావున మీరు కాని, మీ తరపున ప్లీడర్‌గారు గానీ పై నెంబరు కేసులో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది. 07-03-2024వ తేదీన పై తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తెలియపరచగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ యొక్క పరోక్షమందు తీర్మానం చేయుదురని శ్రీకోర్టువారి ఉత్తర్వులతో ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 07-03-2024
(మీరు హాజరు కావలసిన తేది)
టి.మల్లిఖార్జునరావు,
సత్తెనపల్లి. **డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేటు,**
తేది:30-01-2024 **సత్తెనపల్లి.**

అమరావతి నూతన ఎస్ఐగా ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి నూతన ఎస్ఐగా ప్రసాదరెడ్డి బాధ్యత స్వీకరించారు. 1989లో పోలీస్ శాఖలో చేరిన ప్రసాదరెడ్డి వివిధ హోదాల్లో పని చేసి 2020లో ఎస్ఐగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తామని చెప్పారు. ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బాలి పైదాను అభినందిస్తున్న న్యాయవాదులు

ఎజిపిగా షేక్ బాలిషైదా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా సీనియర్ న్యాయవాది షేక్ బాలిషైద్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 16 ఏళ్లుగా సత్తెనపల్లి కోర్టులలో ఆయన న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అభినందనలు తెలిపిన వారిలో సీనియర్ న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, సిహెచ్.విజయభాస్కర్‌రెడ్డి, ఆర్.నరసింహారావు, పి.రవి, సిహెచ్.బాబురావు, జె.విజయ్‌కుమార్, ఎన్.వేణుగోపాల్, ఎవి.కృష్ణారెడ్డి, బి.రామిరెడ్డి, కె.అనిల్, షేక్ నాగుల, నాగూర్‌బాబు, జగన్మోహన్‌రావు, వి.పాపారావు ఉన్నారు.

వర్సిటీ బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు ధనలక్ష్మి విద్యార్థినులు

ప్రజాశక్తి - ఈపూరు

కె.స్వాతి, వి.అఖిల

ఎఎన్‌యులో ఈనెల 30వ తేదీన జరిగిన ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మండలంలోని ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థినిలు కె.స్వాతి, వి.అఖిల చూపారు. వీరు వర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు బుధవారం తెలిపారు. వీరిని కళాశాల కరస్పాండెంట్-సెక్రటరీ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బి నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, షేక్ బాజీ, కె.వంశీ అభినందించారు.

బొమ్మినేని లక్ష్మీనారాయణ దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

లక్ష్మీనారాయణ దంపతులను సత్కరిస్తున్న పట్టణ విద్య సంఘ అధ్యక్షులు టి.సుబ్బారావు, ప్రిన్సిపాల్

స్థానిక డిఆర్ఎన్ఎస్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు బొమ్మినేని లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ సభ బుధవారం జరిగింది. లక్ష్మీనారాయణ దంపతులను సత్కరించారు. ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ 43 ఏళ్ల పాటు అంకిత భావంతో లక్ష్మీనారాయణ పని చేశారని, కాలేజీ అభివృద్ధికి పాటుపడ్డారని చెప్పారు. అనంతరం ఏవోలు సాంబశివరావు, చుండు వెంకయ్య, విద్యా కమిటీ చైర్మన్ టి.సుబ్బారావు మాట్లాడారు.

అప్పుడంత.. ఇప్పుడింత..!

అభివృద్ధి పనులకు టెండర్లలో మతలబులు - కాంట్రాక్టర్లకు కౌన్సిల్ పూర్తి వత్తాసు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం ప్రారంభించిన కొన్ని పనులను రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపేసిన విషయం తెలిసిందే. అయితే చిలకలూరిపేట పట్టణంలో వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు తర్వాత వాటి విలువను పెంచుకోవడంతోపాటు వాటికి మున్సిపల్ కౌన్సిల్ ఆమోద ముద్రా వేయించుకున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసింది. అయితే చిలకలూరిపేట పట్టణంలో 29 సచివాలయాలకు గాను ఒక్కో సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున కేటాయించింది. ఈ నిధులతో రహదార్లు, డ్రెయినేజీ కాల్వల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల కోసం ఆన్‌లైన్ ద్వారా టెండర్లను (ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెంటర్లు) ఆహ్వానించారు. 36 పనులకు టెండర్లను ఆహ్వానిస్తే ఒక్కో పనికి ఒక్కరు మాత్రమే టెండర్ వేయటం గమనార్హం. కాంట్రాక్టర్లు రింగయ్యారా? అధికారులతోనే వీరంతా కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు ఈ దశలోనే వచ్చాయి.

దీనికితోడు డెంటరు దక్కించుకున్న కాంట్రాక్టర్లంతా టెండరు మొత్తాన్ని పెంచాలని కోరడం, వీటిని ఈనెల 27న నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎజెండా పెట్టి ఆమోదించడంతో కుమ్మక్కు అనుమానాలు బలపడ్డాయి. ఒక్కో టెండరు మీద సుమారు 4.99 శాతం వరకూ మొత్తాన్ని పెంచాలని కోట్ చేయగా ఇందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. నిర్మాణ సామగ్రి, కూలీల ధరలు ఇటీవల కాలంలో ఏమైనా పెరిగాయా? అంటే అదీలేదు. ఇదిలా ఉండగా మున్సిపాల్టీ అడ్మినిస్ట్రేషన్ విభాగం (డి2 సీట్)కు స్టేషనరీకి సంబంధించి 2024-25 సంవత్సరానికిగాను రూ.15 లక్షలు, జిరాక్సుల కోసం రూ.50 వేలు కేటాయిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఇదే ఖర్చుతో మిషనరీ కొనుగోలు చేస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుందనే వ్యాఖ్యలూ వినిపించాయి.



36) చిలకలూరిపేట పురపాలకసంఘంలో గల గడపగడప నిధులతో 10వ వార్డులోని షిఫా వాటరు ప్లాంటు వెనుక వైపు నుండి డోరు నెం.10-249 షేక్ కరిముల్లా వారి ఇంటి వరకు సిసి కాలువ నిర్మాణము చేయుట అను పనికి అను పనికి ది.18.01.2024 న ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్లు పిలువుగా ఈ దిగువ తెల్పిన 1 టెండరు వచ్చినది.

అంచనా మొత్తము రూ.2.00 లక్షలు

అంచనా కాంట్రాక్టు విలువ రూ.1,53,517/-లు

...ం	టెండరుదారుని పేరు	ఎక్కువ	తక్కువ
	శ్రీ వట్టెం శ్రీనివాసరావు, కాంట్రాక్టరు, చిలకలూరిపేట	అంచనా విలువపై 4.95 % ఎక్కువ అనగా రూ. 1,61,116.09 పైసలు	-

టెండరు మొత్తాన్ని పెంచుతూ ప్రతిపాదనకు వచ్చి మున్సిప్ కౌన్సిల్ ఆమోదం పొందిన తీర్మానం

ఒక్క సమస్యనూ పరిష్కరించని ప్రభుత్వం

దశల వారీ పోరాటానికి సిద్ధమవ్వాలి : విఆర్ఎల సంఘం - నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రాజుపాలెం

వైసిపి అధికారంలోకి వచ్చాక విఆర్ఎల సమస్యల్లో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ అన్నారు. సంఘం మండల కమిటీ సమావేశం మండల కేంద్రమైన రాజుపాలెంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, జీతాలు రూపాయి కూడా పెంచకుండా తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో దశలవారీ పోరాటానికి విఆర్ఎలు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. త్వరలో విజయవాడ కేంద్రంగా జరిగే ధర్నాలో విఆర్ఎలంతా పాల్గొనాలన్నారు. అనంతరం సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లింగాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్, కోశాధికారి వర్ల రాజు ఎన్నికయ్యారు. సంఘం సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు పి.సంజీవరావు, సిఐటియు మండల నాయకులు ఎం.పిచ్చిరెడ్డి, విఆర్ఎలు సీతామహాలక్ష్మి, కోటమ్మ, అన్నమ్మ, సుభాని, ఆంజనేయులు, వెంకటప్పయ్య, విజయ్, కోటేశ్వరరావు, యాకోబు పాల్గొన్నారు.

సింగయ్య జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - యద్దపాడు

అతి నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎలాంటి ప్రలోభాలకూ లొంగకుండా సిపిఎంలో 50 ఏళ్లపాటు పని చేసిన దేరంగుల సింగయ్య జీవితం ఆదర్శనీయమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన యద్దపాడుకు చెందిన సింగయ్య ఈనెల 17న మరణించగా బుధవారం సంస్మరణ సభ నిర్వహించారు. సభకు సిపిఎం నాయకులు కె.రోశయ్య అధ్యక్షత వహించగా సింగయ్య చిత్రపటానికి పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలేసి నివాళులర్పించారు. సభలో సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, ఎన్.కాళిదాసు, ఎన్.తులశయ్య, జి.హరిబాబు, డి.హనుమంతరావు మాట్లాడారు. కె.వెంకటరావు, పి.సాంబశివరావు, వై.పుల్లయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న లక్ష్మీశ్వరరెడ్డి

ఇప్పటి శంకుస్థాపనా రాజకీయ లబ్ధి కోసమే

- వరికపూడిసెల ప్రాజెక్టుపై ప్రభుత్వాల తీరుపై ప్రజా సంఘాల ఆహగ్రహం
- రూ.1600 కోట్లు కేటాయిస్తూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించాలని డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే వరికపూడిసెల ప్రాజెక్టు 70 ఏళ్లుగా పల్నాడు ప్రజల కలగానే ఉందని.. పల్నాడు ప్రజల కలకు ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేసినా ఒక్క అడుగు కూడా పనులు ముందుకు కదలలేదని ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. వరికపూడిశెల నిర్మాణంపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ వరికపూడిసెలను రాజకీయంగా వాడుకుంటున్న ప్రధాన రాజకీయ పార్టీలు అధికారంలోకి రాగానే విస్మరిస్తున్నారని, తాజాగా 3 నెలల క్రితం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేసిన శంకుస్థాపన కూడా రాజకీయ లబ్ధి కోసమేనని అన్నారు. వరికిపూడిశెల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వచ్చే నెల మొదటి వారంలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వరికపూడిశెల నిర్మాణానికి రూ.1600 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ద్వారా మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లచెరువు మండలాల్లో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు, 100 గ్రామాలకు పైగా తాగునీరు కొరత తీరుతుందని, అన్ని విధాలుగా వెనుకబడిన పల్నాడు ప్రాంతం కొంతమేర సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. ఇటీవల వరికపూడిసెల జల సాధన సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కలెక్టరేట్ ముట్టడించాయని, రానున్న రోజుల్లో ప్రాజెక్టు సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పోరాడతాయని చెప్పారు. సమావేశంలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.హనుమంతరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు నరసరావుపేట మండల అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, ప్రజా సంఘాల నాయకులు టి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

వరికపూడిశెల నిర్మాణ పనులు ప్రారంభించాలని నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మాట్లాడుతున్న డి.రవిశంకర్‌రెడ్డి

సేవాతత్పరులు ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం 'జాతీయ సేవా పథక కార్యక్రమ నిర్వహణ అధికారులు – సామాజిక సేవా బాధ్యతలు' అనే అంశంపైన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి హాజరై సమాజ అభివృద్ధిలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారుల సేవలు ఎనలేనివని అన్నారు. మదర్‌థెరిస్సా, స్వామి వివేకానంద వంటి గొప్పవాళ్ళ అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. వికాస్ హాస్పిటల్స్ సిఇఒ నరసింహమూర్తి మాట్లాడుతూ సామాజిక సేవా భావం కలిగిన అధ్యాపకులు ఆదర్శప్రాయులని, సాటి మనిషికి సహాయం చేసే తత్వాన్ని కలిగిన అధికారులు సమాజ ప్రగతికి ఇరుసు వంటి వారని చెప్పారు.శిక్షణలో ప్రొఫెసర్ ఎడి పాల్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ మేజర్, ఎ.బి.పి. మనోహర్ పాల్గొన్నారు.

బావి స్థలం చుట్టూ నిర్మాణం చేస్తున్న స్థానికులు

బావి స్థలాన్ని కాపాడుకున్న స్థానికులు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో భావిని, భావి స్థలాన్ని అక్రమించ డానికి ప్రయత్నించిన ఆక్రమణదారు లను అడ్డుకున్నారు. బుధవారం చోటు చేసుకున్న సంఘటనను స్థానికులు వివరించారు.తాము నీటి కోసం ఉపయోగించే భావిని ఆక్రమణదారుడు నిర్మాణాలు చేయడానికి ప్రయత్నించాడన్నారు. బుధవారం స్థానిక ప్రజలు సిపిఎం, టిడిపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో సమావేశమై భావి స్థలాన్ని ఆక్రమితదారు నుండి కాపాడుకునేందుకు భావి స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టారు.

ప్రాతూరులో రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో ప్రసన్న లయ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మన్ రాజు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభానికి తెలుగు యువత నాయకులు జంగాల వెంకటేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రసన్న లయ రియల్ ఎస్టేట్ కార్యాలయ అధిపతి చొప్పర బుల్లి బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎం వెంకటపతి రాజు, వెన్న సుబ్బారెడ్డి, దావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్థలాలు ఖాళీ చేయాలని అధికారుల ఆదేశాలు

రేపే డెడ్‌లైన్ - బాధితులకు అండగా వామపక్షాలు, టిడిపి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని లంబాడీపేట, ముగ్గురోడ్, పోతురాజు గుడి ప్రాంతం, ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీ, వెంకయ్య కొట్టు సెంటర్ తదితర ప్రాంతాల్లోని రైల్వే స్థలాల్లో ఇళ్లు వేసుకుని ఉంటున్న బాధితులను ఈ నెల రెండో తేదీ నాటికి ఖాళీ చేయాలని రైల్వే అధికారులు హుకుం జారీ చేశారు. బుధవారం ఆయా ప్రాంతాల్లో 20 మంది అధికారులు తిరుగుతూ విలువైన వస్తువులు జాగ్రత్త చేసుకోవాలనడంతో ఆయా ప్రాంతాల బాధితులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, నాయకులు కోటా బాబురావు, దుర్గి కోదండరామయ్య, షేక్ సుభాని తదితరులు ఆ ప్రాంతాల్లో పర్యటించారు. అందరం కలిసి ఐక్యంగా ఉండి ఇళ్లను కాపాడుకుందామని, బాధితులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు ఖాళీ చేయమనడం దుర్మార్గమన్నారు. రెవెన్యూ అధికారులు రైల్వే అధికారులతో సంప్రదించి ఇళ్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని

బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసకుమారి

డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని పక్షాల వారిని కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అలాగే బాధితులను టిడిపి, సిపిఐ నాయకులు పరామర్శించారు. సలాం సెంటర్, రన్నింగ్ రూమ్, వడ్డెర కాలనీ, ముగ్గురోడ్డు తదితర ప్రాంతాలలో నివాసం ఉంటున్న పేదల ఇల్లు తొలగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, కార్యదర్శి దారా దాసు, ప్రసాద్, దుర్గారావు, సలాం, మస్తాన్ వలి, చాంద్ బాషా, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి టి.వెంకటయ్య, సీనియర్ నాయకులు మునగాల రామారావు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రామీణ బంద్ - పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నిడమర్రు గ్రామంలో చిన్న హైస్కూల్ సెంటర్‌లో రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి రైతు సంఘం నాయకులు దాసరి గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని రైతులకు వెంటనే కౌలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కమిషన్ సిఫార్సుల మేరకు రైతులకు మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని, రాజధానికి నిధులను కేటాయించాలని విభజన హామీలను అమలుపరచాలని, లేబర్ కోడ్ లను

ఎత్తివేయాలని, రాజధాని రైతుల ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించలేని నేపథ్యంలో వారికి చెల్లించే కౌలు సమయాన్ని పెంచాలని కోరారు. అదూ విధంగా రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గైరుబోయిన నాగేశ్వరరావు, ఎస్ కె ఎర పీరు, ఎం. భాగ్యరాజు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

గుంటూరులోగద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

కొన్ని తరాలుగా అసమానతలకు గురవుతున్న ప్రజలను చైతన్య పరచటానికి తన ఆటపాటలతో ప్రజల హక్కుల పరిరక్షణకు నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని ఎస్‌బిఐ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ పూర్వ నాయకులు మేడిద బాబురావు అన్నారు. బుధవారం అంబేద్కర్ భవన్‌లో గద్దర్ 76వ జయంతి ఉత్సవ సభ జరిగింది. భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గద్దర్ సాధారణ వాడుక భాషలో ప్రజలకు అర్థమయ్యే రీతితో తన పాటని, ఆటని ప్రజలకు అంకితం చేశారన్నారు. తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీమ్‌సేన సేవాళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం, దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట ప్రభుదాసు. ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపూడి శ్రీనివాసరావు, సీనియర్ దళిత నాయకులు కొండపల్లి విల్సన్. ప్రజా గాయకుడు పివి రమణ. దళిత మహాసభ ప్రచార కార్యదర్శి కె.బాబురావు, బుదిస్ట్ సొసైటీ సెక్రెటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి సమస్యలను పాటగా మలిచి గజ్జకట్టి గళం విప్పిన మహోధ్యమకారుడు గద్దర్ అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక రామలింగేశ్వరపేట ప్రజాఉద్యమాల నిర్మాణ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం గద్దర్ జయంతి సభ నిర్వహించారు. తొలుత గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యంద్రపాటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ భూస్వాము ల చేతిలో కార్మికులు నిలువుదోపిడీకి గురౌతున్న వైనాన్ని, కారంచేడులో దళితులపై దాడులను తన పాట ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజాచైతన్యానికి రగిలించిన ఘనుడు గద్దరల్ అని కొనియాడారు. కార్యక్రమంలోనాస్తిక సమాజం నుంచి రావూరి శివకృష్ణ,నండూరి నారాయణరావు, జాలాది మోజెస్, కె.విక్టర్ బాబు, టి.శ్రీనివాస రావు, కె.సుందర రామయ్య, బి.బ్రహ్మ నందరెడ్డి, పి.శ్రీనివాస రావు, కె.మధుబాబు, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెనాలిలో నివాళి

వైష్ణవి కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పాటిబండ్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో పట్టణానికి చెందిన శివ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల బృందం వైద్య శిబిరం నిర్వహించింది. శిబిరంలో ప్రముఖ డెంటల్ సర్జన్ డాక్టర్ హరిప్రియ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దంత సంరక్షణ సవ్యంగా ఉంటే జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. బ్రష్ చేసుకునే విధానం, వివిధ రకాల ఆహార పదార్థాలు

విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హరిప్రియ

తీసుకున్న తరువాత దంతాలు శుభ్రం చేసుకోవాల్సిన ఆవశ్యకత, అత్యధిక వేడి, అత్యంత చల్లటి పానీయాలు తీసుకున్నపుడు దంతాలకు ఎదురయ్యే సమస్యలను ఆమె వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శేషన్న

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ కమిషనర్‌గా బి.శేషన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకూ ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన ఎం.జస్వంతరావు ఒంగోలు నగరపాలక కమిషనర్‌గా బదిలీ కాగా, ఆయన స్థానంలో సత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి బి.శేషన్న బదిలీపై తెనాలి వచ్చారు. శేషన్నకు జస్వంతరావు బాద్యతలు అప్పగించారు. బాధ్యతులు స్వీకరించిన నూతన కమిషనర్‌ను పట్టణ ప్రణాళికా విభాగం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం, రెవిన్యూ, హెల్త్, మెప్మా విభాగాల అధికారులు, సిబ్బంది స్వాగతించారు.

క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్, కిట్టును అందజేస్తున్న సర్పంచ్, జడ్‌పిటిసి తదితరులు

రాష్ట్ర స్థాయిలో పేరు తేవాలి

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన సర్పంచ్, జడ్‌పిటిసి

ప్రజాశక్తి దుగ్గిరాల

చక్కగా ఆడి రాష్ట్రస్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని దుగ్గిరాల గ్రామ సచివాలయం 2 పరిధిలోని ఫ్రెండ్స్ లెవెన్ క్రికెట్ క్రీడాకారులను సర్పంచ్ బాణావతి ఖుషి బాయ్ కోరారు. ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీల్లో మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలలో మంచి ప్రతిభా కనబరిచి జిల్లా స్థాయికి అర్హత సంపాదించిన జట్టును బుధవారం పంచాయతీ కార్యాలయంలో అభినందించారు. గుంటూరులో నిర్వహించ నున్న పోటీల్లో పాల్గొనే జట్టుకు ఈ సందర్భంగా రూ.12వేలు విలువ గలిగిన క్రికెట్ బ్యాట్, కిట్‌లను సర్పంచ్, జడ్‌పిటిసి అందజేశారు. జడ్పిటిసి మేకతోటి అరుణ జట్టుకు రూ5 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి వీరయ్య, వైసిని నాయకులు బాణావత్ వెంకటేశ్వర నాయక్, కంభంపాటి క్రాంతి కుమార్ జంపాల శివ, ఎ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీ సాధించిన కళాశాల జట్టును అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కబడ్డీలో ట్రోఫీ సాధించిన పిఎఎస్ కళాశాల జట్టు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో కబడ్డీ విభాగంలో మండల స్థాయిలో, ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో పెదనందిపాడు పిఎఎస్ కళాశాల విజేతగా నిలచి ట్రోఫీ, రూ.35వేల నగదు సాధించిందిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వీర రాఘవయ్య తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన జట్టును కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కె ప్రతాప్ కుమార్, అధ్యాపకులు అభినందించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో విజేతలవ్వాలని పలువురు ఆకాంక్షించారు. క్రీడాకారులను పాలక వర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య , కళాశాల ట్రెజరర్ లావు ఆదిశేషయ్య ఒక ప్రకటనలో క్రీడాకారులకు అభినందనలు తెలియ జేశారు.



విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్నికల కమిటీకి దరఖాస్తు చేస్తున్న న్యాయవాది పాలపాటి అనిల్

సత్తెనపల్లి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సత్తెనపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పాలపాటి అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎలక్షన్ కమిటీకి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని స్వీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేసినట్లు చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తున్న తనను పార్టీ గుర్తించిందన్నారు.

జనసేన విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జనసేనని పవన్ కల్యాణ్ ఆశయాలకు, లక్ష్యాలకు అను గుణంగా ప్రతి జనసైనికుడు, వీర మహిళ పని చేయాలని జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్ర వెంకట అప్పారావు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లిలోని జనసేన నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బొర్రా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి లక్ష్యంగా ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పవన్ కల్యాణ్ నిర్ణయం ఉంటుందన్నారు. అనంతరం భృగుబండ అధ్యక్షులుగా గుంజి నాగరాజు, ఉపా ధ్యక్షులుగా ఇంకొల్లు గురువిష్ణు నియామక పత్రాలను అందజేశారు. సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జన సేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.వెంకట సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు పొందిన విద్యార్థులతో ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

'ఎస్ఎస్అండ్ఎన్' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాలలో ప్రముఖ ఠాగూర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వైజాగ్ కంపెనీ ఆధ్వర్యంలో యూజీ పీజీ కెమిస్ట్రీ విద్యార్థులకు ఇంటర్వ్యూలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సోము మల్లయ్య తెలిపారు. ఈ ఇంటర్వ్యూ కి 100 మందికి పైగా విద్యార్థులు హాజరు కాగా 21 మందికి ఉద్యోగాలు వచ్చా యని, అందులో 11 మంది తమ కళాశాలకు చెందిన విద్యా ర్థులు ఉన్నట్లు చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు ఉద్యోగాలు ఎలా పొందాలనే దానిపై శిక్షణ ఇస్తున్నామని, ప్రతి విద్యార్థి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కళాశాల అధ్యక్షులు కె.విజయ్ కుమార్, ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్ ఎస్.సురేష్‌బాబు,అధ్యాపకులు సుధీర్ పాల్గొన్నారు.

రూ.4 కోట్ల 'ఆసరా' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 73 స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్లకు పైగా నాల్గో విడత ఆసరా సహాయం చెక్కులను గ్రూపు సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆసరా పథకం ద్వారా వారి అభ్యున్నతికి దోహదపడు తున్నట్లు చెప్పారు. దేశ చరిత్రలో లోనే 250 కోట్ల రూపాయలను పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు.

ఆసరా పథకం ద్వారా వినుకొండకు నాలుగున్నర కోట్లు రూపాయలు రావటం సంతోషకరమన్నారు. వినుకొండలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడంతో పాటు నిధులు కూడా విడుదల చేయడంపై సిఎం జగన్‌కు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం వినుకొండలో గతంలో అక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, అర్హులైన 136 మంది లబ్ధిదారులకు నివేశన స్థలాల పట్టాలను అందజేశారు.

బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-మాచర్ల



కమిషనర్ ఇవి రమణబాబును సన్మానిస్తున్న పిన్నెలి రామకృష్ణారెడ్డి, చిన ఏసోబు

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఉదయం జరిగిన ప్రత్యేక సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి చెందిన ఆదాయ, వ్యయాలకు చెందిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యులుగా హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌గా విశేష సేవలు అందించి ఇటీవల బుచ్చిరెడ్డిపాలెంకు బదిలీ అయిన కమిషనర్ ఇవి రమణబాబుకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కమిషనర్‌గా రమణబాబు అందించిన సేవలను కొనియాడారు. రమణబాబు హయాంలో మాచర్ల మున్సిపాలిటీకి క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చే ప్రక్రియకు జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఆవార్డులు అందినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నంసింహారావు పాల్గొన్నారు.

వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు పట్టణంలోని కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు శ్రద్ధతో రానున్న 2 నెలలను కీలకంగా భావించి ప్రజలతో మమేకం కావాలని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిలర్లతో పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి మాట్లాడారు. ప్రస్తుత కో అప్షన్ సభ్యులు సుందరి, యాసిన్ స్థానంలో బెజ్జం నాగలక్ష్మి, అంగర్‌బాషాలు ఇక నుండి కోఅప్షన్ సభ్య లుగా కొనసాగుతారని వివరించారు. వారికి శాలువలు కప్పి వీడ్కోలు పలికి, వీరికి స్వాగతం పలికారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటదాసు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల మున్సిపల్ కమిషనర్‌గా డి . వెంకటదాసు బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై మాచర్ల కమిషనర్‌గా వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన కమిషనర్ ఇవి రమణబాబు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం రమణబాబు, వెంకటదాసు కలిసి కార్యాలయంలోని పలు విభాగాలను, మాచర్ల టౌన్‌కు మంచినీరు సరఫరా చేసే పంప్‌హౌస్‌ను పరిశీలించారు. వీరు ఇరువురిని ప్రభుత్వ వైద్యులు అరుణ్ కుమార్, ప్రవీణ్‌లు ఘనంగా సన్మానించారు.

విజేత ఖో-ఖో జట్టుతో వ్యాయామ ఉపాధ్యాయులు

ఖోఖోలో సత్తా చాటిన కొండాయపాలెం సచివాలయం జట్టు

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలలో మండలంలోని కొండాయపాలెం సచివాలయం (బొగ్గరం) జట్టు ఖోఖో పోటీలలో జిల్లాస్థాయి లో ప్రథమ స్థానం సాధించినట్లు ఎంపీడీవో ఏవి రంగనాయకులు తెలిపారు. ఈ జట్టు ఈనెల 6, 7, 8 ,9 వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. వ్యాయావఉపాధ్యాయులు రూత్ మేరీ, ఎ.వీరాంజనేయులు, ఎం.వెంకటేశ్వర్లు, టి.పుల్లారావులు కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

కానుకమాత తిరునాళ్లకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - రెంటచింతల

ఈ నెల 2న నిర్వహించనున్న కానుక మాత 174వ తిరుణాళ్లకు సర్వం సిద్ధమైనట్టు చర్చి విచారణ గురువులు వైయల్ మర్రెడ్డి అన్నారు బుధవారం ఆయన మాట్లాడుతూ చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో తీర్చి దిద్దామన్నారు. కోలాటాలు, తేరు ప్రదక్షణ వివిధ కార్యక్రమాలు ఉన్నట్లు చెప్పారు.

కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రం ఇస్తున్న ఎపిసిపిఎస్ఇఎ పల్నాడు జిల్లా కార్యవర్గం

పాత పెన్షన్ హామీని టిడిపి మేనిఫెస్టోలో చేర్చండి

ప్రజాశక్తి-క్రోసూరు

పాత పెన్షన్ అమలు హామీని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ ఎపిసిపిఎస్ఇఎ పల్నాడు జిల్లా కార్యవర్గం, సత్తెనపల్లి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ నేత కన్నా లక్ష్మీనారాయణకు ఉద్యోగ, ఉపా ధ్యాయులు కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై ప్రతిపక్ష నేతలకు వినతిపత్రం ఇవ్వాలనే ఎపిసిపిఎస్ఇఎ యూనియన్ పిలుపు మేరకు వారు కన్నాను కలిశారు. గతంలో టిడిపి ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటి, ఫ్యామిలీపెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించిందని దానికి ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఋణపడి ఉంటారని అదేవిధంగా సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ కూడా అమలు చేయాలన్న విషయాన్ని మేనిఫెస్టోలో పెట్టించాలని కోరారు. ఈ విషయమై లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఉబేద్ బేగ్, ప్రధాన కార్యదర్శి పి.పిచ్చయ్య, గౌరవ సలహాదారుడు టి.శరత్‌కుమార్, ఎన్.చంద్రం, నాగల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నాదెండ్ల విద్యాశాఖ అధికారి పదవీ విరమణ

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని నాదెండ్ల విద్యాశాఖ అధికారి ఐ ఆంజనేయులు పదవీ విరమణ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా నరసరావుపేట డిప్యూటీ సీఈఓ, డిఈఓ పాల్గొన్నారు. ఆంజనేయులు తన ఉద్యోగ బాధ్యతలు నీతి నిజాయితితో నిర్వర్తించారని కొనియాడారు 1987 సంవత్సరంలో ఉద్యోగంలో చేరిన ఆయన 37 సంవత్సరాలు సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. వృత్తి ధర్మంగా తన ఇద్దరు కుమారులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తలతోటి రాణి జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్రావు, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎ.హరిప్రసాద్, బండారుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు .

పెదకూరపాడు ఎండిఒ బదిలీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు ఎండిఓ నర సింహారావు బుధవారం బదిలీ అయ్యారు. నర సింహారావును ప్రకాశం జిల్లాకు కేటాయించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీ సర్ కిషోర్, ఏపీవో కోటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు ఆయనను సత్కరించారు.

తహశీల్దార్ పుల్లారావుకు బదిలీ

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండలం తాసిల్దారుగా పనిచేస్తున్న కె.పుల్లారావును తిరుపతి జిల్లాకు బదిలీ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022 జూలై నుంచి ఇక్కడ తహశీల్దారుగా పని చేస్తున్నారు.

భారీగా తహశీల్దార్ల బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా గుంటూరు జోనల్ స్థాయిలో భారీగా తహశీల్దార్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లు ఒకే జిల్లాలోపనిచేసి ఉండటం, స్థానికత ఆధారంగా బదిలీలు చేశారు. వెంటనే విధుల నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాల్లోపేర్కొన్నారు. బదిలీ అయిన తహశీల్దార్లు, జిల్లాకు కొత్తగా వస్తున్న అధికారుల జాబితా ఇలాఉంది.

తహశీల్దార్	ప్రస్తుత మండలం	పోస్టింగ్‌జిల్లా
జి.వి.ఎస్.ఫణీంద్రబాబు	తాడికొండ	బాపట్ల
ఎస్.శ్రీకాంత్	పొన్నూరు	ప్రకాశం
జి.సిద్ధార్థ	ప్రత్తిపాడు	ప్రకాశం
కె.సాంబశివరావు	గుంటూరు పశ్చిమ	తిరుపతి
ఎస్.మహబూబ్‌సుభానీ	పెదనందిపాడు	బాపట్ల
కె.మల్లీశ్వరి	దుగ్గిరాల	బాపట్ల
కె.నాంచారయ్య	కొల్లిపర	తిరుపతి
కె.పద్మనాభుడు	ఫిరంగిపురం	ప్రకాశం
కె.రవిబాబు	తెనాలి	నెల్లూరు
జె.ప్రసాదరావు	కాకుమాను	ప్రకాశం
ఎం.నాగిరెడ్డి	తాడేపల్లి	ప్రకాశం
కె.ఎస్.చక్రవర్తి	పిడుగురాళ్ల	ప్రకాశం
కె.కరుణకుమార్	దాచేపల్లి	ప్రకాశం
ఎం.దానియల్	గురజాల	ప్రకాశం
ఎం.రమేష్‌కుమార్	దుర్గి	ప్రకాశం
షేక్ మమ్మద్ హుస్సెన్	మాచర్ల	ప్రకాశం
బి.వి.ఆర్.ప్రసాద్	మాచవరం	తిరుపతి
కె.పుల్లారావు	రెంటచింతల	తిరుపతి
కె.శ్రీనివాస్	కారంపూడి	తిరుపతి
ఎన్.దుర్గేష్‌రావు	బెల్లంకొండ	నెల్లూరు
కె.సురేష్	సత్తెనపల్లి	ప్రకాశం
వి.విజయశ్రీ	అమరావతి	నెల్లూరు
ఎం.డి.జియాయుహక్	క్రోసూరు	ప్రకాశం
ఎం.క్షమారాణి	పెదకూరపాడు	నెల్లూరు
ఎం.భవానీ శంకర్	ముప్పాళ్ల	ప్రకాశం
పి.సునీత	రొంపిచర్ల	నెల్లూరు
కె.నగేష్	ఈపూరు	ప్రకాశం
ఎ.వి.రమణ	నాదెండ్ల	నెల్లూరు
జె.మధుబాబు	నూజెండ్ల	ప్రకాశం
బి.కిరణ్‌కుమార్	వినుకొండ	ప్రకాశం
సిహెచ్ పద్మదేవి	అచ్చంపేట	నెల్లూరు
ఎ.వి.సుధాకర్	బొల్లాపల్లి	ప్రకాశం
టి.మస్తాన్	సత్తెనపల్లి ఎ.ఓ.	ప్రకాశం
ఆర్.యశోద	పల్నాడు కలెక్టరేట్	ప్రకాశం

అదనపుఎస్‌పిల బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖలో బుధవారం అదనపు ఎస్‌పిలు బదిలీ అయ్యారు. గుంటూరు జిల్లా అదనపు ఎస్‌పి కె.సుప్రజను ఎసిబికి బదిలీ చేశారు. ఎసిబిలో ఉన్న జి.వి.రమణ మూర్తిని సుప్రజ స్థానంలో నియమించారు. పల్నాడుజిల్లా అదనపు ఎస్‌పిగా విజయవాడ అదనపు డిసిపి సిహెచ్ .లక్ష్మీపతిని బదిలీపై నియమించారు.

భారీగా సిఐల బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖలో సిఐల బదిలీల పరంపర కొనసాగుతోంది. గుంటూరు రేంజి పరిధిలో విఆర్‌లో ఉన్న 15మందికి ఐజి పాల్ రాజ్ బుధవారం రాత్రి పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మొత్తం 17 మందికి బదిలీ జరిగింది. గుంటూరు పట్టాభిపురం సిఐ పి.వీరేంద్రబాబును ఫిరంగిపురం, ప్రకాశం జిల్లా కంభం సిఐ ఎం.రాజేష్‌కుమార్‌ను సత్తెనపల్లికి, నెల్లూరు సిసిఎస్‌లో ఉన్న బి.రమేష్‌బాబును నర్సరావుపేటకు బదిలీ చేశారు. విఆర్‌లో ఉన్న పి.దేవ ప్రభాకర్‌కు లాలాపేట, పి.భాస్కర్‌కు పొన్నూరు టౌన్, టి.వెంకటేశ్వర్లు తెనాలిరూరల్, షేక్ సుభానీకి తుళ్లూరు, కె.సురేష్ మాచర్ల రూరల్, పి.రమేష్ చిలకలూరిపేట టౌన్, బి.సుబ్బానాయుడు పల్నాడుజిల్లా ఎస్‌సి,ఎస్‌టి సెల్, సిహెచ్.ఎల్.ఎన్.శ్రీనివాస్ చుండూరు, సిహెచ్‌సింగయ్య బాపట్ల, హజరత్తయ్యను దిశ బాపట్లకు, ఎస్.సుబ్బారావును త్రిపురాంతకం, దాసరి ప్రసాద్‌ను గిద్దలూరు రూరల్‌కు, ఎస్.విజయచంద్రను పట్టాభిపురం, జె.రామకోటయ్యను కంభం, వై.శ్రీహరిని బాపట్ల రూరల్‌కు బదిలీ చేశారు.

అధికారులకు ఆత్మీయ వీడ్కోలు



తెనాలిలో జస్వంతరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ తదితరులు

ప్రజాశక్తి-తెనాలి :నాలుగున్నరేళ్ళ కాలం ఎంతో నిబద్ధతతో పనిచేసిన కమిషనర్ జస్వంతరావు భవిష్యత్‌లో మరింతగా పదోన్నతులు పొందాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకూ కమిషనర్‌గా పనిచేసిన ఎం.జస్వంతరావును ఒంగోలు కార్పొరేషన్‌కు కమిషనర్‌గా బదిలీ అయిన సంగతి తెలిసిందే. బదిలీపై వెళ్ళిన జస్వంతరావుకు వీడ్కోలు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శేషన్నను అభినందిస్తూ స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సభ నిర్వహించారు. సభలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించి ప్రతి పనిని ఎంతో ప్రణాళికాబద్ధంగా జస్వంతరావు నిర్వహించారన్నారు. సభలో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ శేషన్న, తహశీల్దార్ కె.రవిబాబు, మాజీచైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం తదితరులు ప్రసంగించారు. **ప్రజాశక్తి - చేబ్రోలు:** చేబ్రోలు మండలం నుంచి బదిలీపై ప్రకాశం జిల్లాకు వెళుచున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావుకు ఎంపీపీ కుక్కలిగడ్డ సాహితి కిరణ్ ,తహసిల్దార్ కె వి గోపాలకష్ణ, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారుల ఆత్మీయ వీడ్కోలు పలికారు.**ప్రజాశక్తి-కొల్లిపర:** ఎన్నికల నేపథ్యంలో కొల్లిపర మండలంలో విధులు నిర్వహిస్తున్న తాసిల్దార్ జి నాంచారయ్యనుతిరుపతి బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి ఎంపీడీవో విజయలక్ష్మి నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు బదిలీ అయినా ఎంపీడీవోను ఎంపీపీ భీమవరపు పద్మావతి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ది నాంచారయ్య ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారపార్టీ సభతో దుకాణాలు మూత

ప్రజాశక్తి మంగళగిరి

వై ఎ న్ ఆ ర్సి పి సామాజిక సాధికారికత యాత్ర సందర్భంగా బుధవారం సాయంత్రం మంగళగిరిలోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఈ సభ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న సుమారు 100 వ్యాపార దుకాణాలను కార్పొరేషన్ అధికారులు, పోలీస్ అధికారులు మూసివేయమని ఆదేశాలు జారీ చేసినట్లుగా షాప్ యజమానులు వాపోతూ చెప్పారు. ఒకరోజు వ్యాపారం లేకపోతే నష్టం జరుగుతుందని వాపోయారు. వీరు గాక తోపుడు బండ్లపై పండ్లు, ఇతర సామాగ్రి అమ్ముకునే వాళ్ళు సుమారు వందమంది దాకా వ్యాపారాలు కోల్పోయారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు జరిగే సభ ముందుగానే వ్యాపార దుకాణాలను మూసివేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

బాలికలకు ఆత్మరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-దుగ్గిరాల

బాలికలకు ఆత్మ ధైర్యమే అసలైన బలమని కేఎల్ విశ్వ విద్యాలయ ంలోని ఎన్‌సిసి 22వ బెటాలి యన్‌కు చెందిన లెఫ్టి నెంట్ అధికారి వి మౌనిక అన్నారు. మండ లంలోని పెద పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం తన బృందంతో కలిసి 8, 9, 10 వ తరగతి విద్యార్థినులకు ఆత్మ రక్షణ పై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. అపరిచితుల నుండి ఎప్పుడైనా అనుకోని విధంగా ప్రమాదాలు ఎదురైనప్పుడు ఆత్మరక్షణ నైపుణ్యం ఉపయోగించి తమను తాము రక్షించుకోవాలన్నారు. పదో తరగతి అనంతరం ఉచితంగా ఉన్నత చదువులు ఎలా చదవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం నిర్వహించినందుకు వర్సిటీ వైస్ ఛాన్సలర్ డి పార్థసారధి వర్మ, డాక్టర్ ఏ వి వి ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్రావు, రిజిస్టర్ కే సుబ్బారావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు క్యాడేట్లను అభినందించారు.

నవరరత్నాలు దశలవారీగా రాలిపోతున్నాయి

ప్రజాశక్తి- తెనాలిరూరల్, పొన్నూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాలు దశలవారీగా రాలి పోతున్నాయని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విమర్శిం చారు. బుధ వారం తెనాలిలో టిడిపి కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పొన్నూరు నియోజకవర్గంలో రాకదిలిరా బహిరంగ సభను జయప్రదం చేసినందుకు కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్రంలో అవినీతి పాలన విజృంభిస్తుందన్నారు. మద్య పానం నిషేధం పూర్తిగా చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం అదే మద్య పానాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు ఆర్జిస్తుందని అన్నారు. యువకులకు ఉద్యోగ భద్రతపై కనీసం చర్చలు లేవన్నారు. పరిశ్రమల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం కరువైందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేవన్నారు. మరోపక్క పెన్షన్లను పెంచుతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ప్రస్తుతం ఆనాడు ప్రకటించిన రూ 3 వేలు తో సరిపెట్టారన్నారు. ఎన్నికలకు ముందే ఆ పార్టీ నుంచి 70 మంది ఎమ్మెల్యేలు బయటకు రావడం ఆపార్టీ నాయకుడుపై పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమౌతుంద న్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో న్యాయం, ధర్మం గెలవబోతుందని వెళ్లడించారు. పొన్నూరులో నిర్వహిం చిన మీడియా సమావేశంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, జడవల్లి చలమశెట్టి సీతారామయ్య , మహిళా నాయకురాలు పోల వరపు రత్న కుమారి మాజీ ఎమ్మెల్యే ధూళి పాళ్లను అధికార పార్టీ నాయకులు విమర్శించడాన్ని ఖండించారు.

వడ్లమూడికి తుమ్మల సాహితీ పురస్కారం

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు, ప్రవాస భారతీయులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి అభ్యుదయ సాహిత్యోద్యమ నిర్మాత తుమ్మల వెంకట్రామయ్య సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. పట్టణానికి చెందిన కళల కాణాచి, గుంటూరుకు చెందిన అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నందుల పేట కవిరాజ పార్క్ సీనియర్ సిటిజన్స్ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబును ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందించారు. అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీ రంగంలో తుమ్మల వెంకటరామయ్య చేసిన సేవలను దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజర్లమూడి కపాచారి, అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, సినీ మాటల రచయిత, కళల కాణాచి సంస్థ అధ్యక్షులు బుర్రా సాయి మాధవ్, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీం జాని వివరించారు.

కెఎల్‌యు విద్యార్థికి ఇండియా బుక్‌లో స్థానం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో బిబిఎ తృతీయ సంవత్సరం చదువుతున్న వేములపల్లి జస్వంత్ ప్రసాద్ నిరూపించాడని బిబిఎ విభాగాధిపతి డాక్టర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. పదివేల రెండు వందల తొంబై మూడు కిలోమీటర్ల దూరం ద్విచక్ర వాహనం పైన ప్రయాణించి ప్రపంచంలోనే ఎత్తైన లడఖ్ రహదారిలో ప్రయాణించి ఇండియా బుక్ రికార్డ్ లో స్థానం సంపాదించాడని ఆయన వెల్లడించారు. విజయవాడ సమీపంలోని నిడమానూరుకు చెందిన వేములపల్లి జస్వంత్ ప్రసాద్ తండ్రి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కుమారుడికి చిన్న వయస్సు నుండే రైడింగ్ పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ద్విచక్ర వాహనంలో నడపడంలో మెళుకువలను విజయవాడలోని ఓ ప్రయివేటు సంస్థ వద్ద నేర్పించాడు. గత సెప్టెంబర్ లో ప్రారంభించిన ద్విచక్ర యాత్రను విజయవాడ నుండి లడఖ్ వరకు 29 రోజులలో పూర్తి చేశాడు. ఇండియా బుక్ రికార్డ్ వారు ఇతని రికార్డును దవీకరించి ఆన్ లైన్ ఇతని వివరాలను జనవరి చివరిలో ఆన్ లైన్ లో పొందుపరిచారని తెలిపారు. దీంతో రికార్డు సాదించిన జస్వంత్ ప్రసాద్ కు ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ తదితరులు అభినందించారు.

చిరు వ్యాపారులకు సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి :మంగళగిరి నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు అందజేస్తూ అండగా ఉంటున్నారని రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబాసు అన్నారు. నారా లోకేష్ తన సొంత నిధులతో ఉండవల్లికి చెందిన కర్రి సువర్ణకు టిఫిన్ బండి, కుంచనపల్లి సూర్యప్రకాష్‌కు తోపుడు బండి, నుసుము వెంకటేశ్వర్లుకు ప్లాట్‌ఫాం రిక్షా స్థానిక నాయకుల ద్వారా బుధవారం అందజేశారు. కార్యక్రమం లో కూనపురెడ్డి రమేష్, బోబ్బా రవితేజ, పద్యాల కమలనాభుడు, వేములపల్లి మంజూషా, గండికోట సోమారావు, గాదె శ్రీనివాసరావు, గాదె బాసివిరెడ్డి, గాదె వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్ :** కుంచనపల్లికి చెందిన కారంపూడి వీరాంజనే యులు, ఎలిశెట్టి రాధిక, తాడిశెట్టి వెంకటరమణ, కుక్కమళ్ళ సింధుజ, అద్దె బండ్ల పై చిరు వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి బుధవారం టిడిపి నాయకులచే బండ్లను అందజేశారు. కార్యక్రమంలో అందజేసిన వారిలోతాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు దాశెట్టి అరుణ , మంగళగిరి నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొలంటి మహేష్, మంగళగిరి నియోజవర్గ క్రిస్టియన్స్ సెల్ కార్యదర్శి కొలంటి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.

మంగళగిరిలో సామాజిక యాత్ర

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంజి చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వైయస్సార్సిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో బుధవారం సాయంత్రం సామాజిక సాధికారత యాత్ర సందర్భంగా మంగళగిరి డిగ్రీ కళాశాల సమీపంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి అధ్యక్ష త బహిరంగ సభ జరిగింది. సభలో మంత్రి జోగి రమేష్ , మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు సార్లు విజయం సాధించడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి తరపున నిలిచే గంజి చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతుందని అన్నారు. పేదల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పెత్తందారుల పక్షాన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లాంటి దుష్ట శక్తులు ఉన్నాయని అన్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడే జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ తదితరులు ప్రసంగించారు. కొత్త బస్టాండ్ సెంటర్ నుండి గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, షాద్ సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మిద్ది సెంటర్ మీదగా సభా ప్రాంగణం వరకు పాదయాత్ర నిర్వహించారు.

జెడ్పీ సిఇఒగా వసంతరాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా పరిషత్ సిఇఒగా నియమితులైన ఎన్.వి.బి.ఎస్.వసంతరాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం ఆర్డీఒగా పనిచేస్తున్న వసంతరాయుడిని ప్రభుత్వం జెడ్పి సిఇఒగా నియమించింది. బుధవారం బాధ్యతలు స్వీకరించిన వసంతరాయుడు జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా ఇప్పటి దాకా సిఇఒగా పనిచేసిన జె.మోహనరావు, డిప్యూటీ సిఇఒగా కొనసాగుతారు.

జెడ్పీ ఛైర్‌పర్సన్‌కు బొకే అందజేస్తున్న నూతన సిఇఒ

జిఎంసి డిప్యూటీ కమిషనర్‌గా వెంకటలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్-1గా నియమితులైన డి.వెంకట లక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆమె నగర కమిషనర్ కీర్తి చేకూరికి కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందించారు.

కమిషనర్‌కు మొక్క అందచేస్తున్న నూతన డిప్యూటీ కమిషనర్

కెఎల్‌పి స్కూల్లో క్రీడా వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో బుధవారం 39వ క్రీడా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూరోసర్జన్ డాక్టర్ వి.హేమంత్, పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి చదువుకు, క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకే కెఎల్‌పి విశాలమైన ప్రాంగణాన్ని, శిక్షణకు శిక్షకులిన ఏర్పాటు చేశామని చెప్పారు. డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, క్రీడలు చాలా ముఖ్యమని చెప్పారు. జీవితంలో గెలుపు ఓటముల్ని సమానంగా స్వీకరించటానికి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. అనంతరం విద్యార్థులు స్కేటింగ్, కర్రసాము, కరాటే, కోలాటం, యోగాసనాలు ప్రదర్శించారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఏఓ వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో డాక్టర్ హేమంత్, తదితరులు

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. బుధవారం వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చిందు యక్షజ్ఞానం ఆర్టిస్ట్ గద్దం సామయ్య, ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ రఘు కుంచె హాజరవుతారని వెల్లడించారు. 3వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎంఎస్‌కె రానున్నారని తెలియజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు తరలిరానున్నారని వెల్లడించారు. విజ్ఞాన్ మహోత్సవ్ పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా బహుమతులను అందజేస్తామని తెలిపారు. విజ్ఞాన్ మహోత్సవాన్ని ఈ ఏడాది వినూత్నంగా నిర్వహించడంతో పాటు మొట్టమొదటసారిగా క్రికెట్ చాంపియన్‌షిప్‌ను ప్రారంభించామన్నారు. 3న జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం, ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రాసాయిమాధవ్‌లు విచ్చేయనున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

యంటిఎంసి పరిధిలోని గ్రామాల్లోనూ

16 శాతం హెచ్‌ఆర్ఎ ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌కు 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 16 శాతం ఇంటి అద్దె ఇవ్వాలని ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి సతీష్‌కుమార్ తదితరులు కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డిని కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఎంటిఎంసిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ 12 శాతం నుండి 16శాతంకు పెంచిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఎంటిఎంసి నుండి 8 కిలోమీటర్ల పరిధిలో 16 శాతం అమలు చేస్తే కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకూ ఇంటి అద్దె అలవెన్స్‌లు పెరుగుతాయని చెప్పారు. కలెక్టర్ స్పందిస్తూ ఎంటిఎంసి పరిధిలోకి వచ్చే గ్రామాలను కూడా తక్షణమే నోటిఫై చేయిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, డి.నాయక్, సంయుక్త కార్యదర్శి కె.శ్రీనివాసరావు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, కోశాధికారి ఎల్.శ్రీధర్‌రెడ్డి నగర అధ్యక్షులు సూరి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఓటరు దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్-2024కు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తిచేసి జనవరి 22వ తేది ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన దరఖాస్తులు, పెండింగ్‌లో వున్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆప్ నుండి డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, కాంగ్రెస్ నుండి బిళ్ళా సునీల్, టిడిపి నుండి కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తుది ప్రచురణ తదుపరి వచ్చిన క్లెయిమ్‌లను క్షుణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్ళి ఓటర్ వెరిఫికేషన్ చేయాలని, బిఎల్‌ఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఓటరు నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డూప్లికేట్ ఓట్లను , డబుల్ ఎంట్రీలను గుర్తించి సరిచేయాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రాలలో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు, సపోర్టింగ్ స్టాఫ్ ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకొని ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, జిఎంసి అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

పోటీ పరీక్షల్లో ప్రతి మార్కూ కీలకం

గ్రూప్ 1, గ్రూప్ 2 అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు - వందలాది మందికి ఉచితంగా మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, ఎఎన్‌యు

విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక అవసరమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట, నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన గ్రూప్1, గ్రూప్2 అవగాహన సదస్సుల్లో ఆయన ప్రసంగించారు. నరసరావుపేటలో శ్రీ హరిణి డిఎస్‌సి సివిల్స్ అకాడమీలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో, వర్సిటిలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ మెటీరియన్‌ను ఆవిష్కరించి, వర్సిటీలో 500, నరసరావుపేటలో 300మందికి మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు. అకడమిక్ పరీక్షలకు పోటీ పరీక్షలకు చాలా వ్యత్యాసం ఉందని అకడమిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తతీయ శ్రేణిలు ఉంటాయని ఉత్తీర్ణత మార్కులు ఆధారంగా ఉంటుందని కానీ పోటీ పరీక్షలలో ఒకే ఒక్క మార్కు ఉద్యోగం సాధించడంలో కీలకమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఒక్క మార్కుతో ఎంతో మంది అభ్యర్థులు నిరాశ నిస్పహలకు లోనయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అభ్యర్థులు ఏ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారో దానిపై నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవడం అవగాహన కలిగి ఉండటం ప్రధానమన్నారు. అభ్యర్థులు లాజిక్ లా కాకుండా మ్యాజిక్ లా కూడా ఆలోచించాల్సిన ఆవశ్యకతను దీనికి సంబంధించి అనేక ఉదాహరణలను వివరిం చారు. అభ్యర్థులు ప్రముఖ దిన పత్రికలు చదవడం, గ్రంథాలయానికి వెళ్లి కొత్త పుస్తకాలు చదవడం తప్పనిసరిగా అలవాటు చేసుకో వాలని సూచించారు.

నరసరావుపేట సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సిలబస్ పై పట్టు ఉంటే అందు లోని అంశాలు మొత్తం అర్థం అవుతాయని తద్వారా ప్రశ్న సరళి సులభంగా ఉంటుందన్నారు. సిలబస్‌ను బాగా అభ్యసించి ముఖ్యమైన అంశాలను నోటుపై రాసుకొని మననం చేసుకోవాలన్నారు. గొప్ప వారు చేసిన గొప్ప పనులు, వారి జీవిత చరిత్రకు సంబంధించి పోటీ పరీక్షలలో 20 శాతం ప్రశ్నలు ఉంటాయని తప్పనిసరిగా పోటీ పరీక్ష అభ్యర్థులు గొప్ప వారి జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థుల ప్రశ్నలను నివృతిచేశారు. నరసరావుపేటలో ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావును అకాడమీ డైరెక్టర్ కె. నరేంద్ర ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్‌ఎఫ్‌ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోటా సాయికుమార్, లయోలా కాలేజ్ డైరెక్టర్ వంశీకృష్ణ, రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ప్రముఖ జాగ్రఫీ అధ్యాపకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఆచార్య నాగార్జున వర్సిటీలో నిర్వహించిన సదస్సులో యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.కరుణ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ డీఈవో కోటేశ్వరరావు, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి అంజి రెడ్డి, జర్నలిజం విభాగాధిపతి అనిత, తక్షశిల ఐఎఎస్ అకాడమీ నుండి దుర్గాప్రసాద్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నమిత, యూనివర్సిటీ ప్రెసిడెంట్ సంతోష్, సెక్రటరీ ఆదిశేషు, భార్గవి, అజయ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో సదస్సుకు హాజరైన గ్రూప్1,గ్రూప్2 అభ్యర్థులు

'మహిళల అభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి కృషి'

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతగానో కషి చేస్తున్నారని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్ద, అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని లాలుపురంలో ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి స్వయం సహాయ సభ్యులకు వై.యస్.ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం స్వయం సహాయక సంఘాల మహిళల ఋణమాఫీ నగదును అర్హులైన మహిళల అకౌంట్‌లలో వేస్తున్నారని తెలియచేశారు.ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది డ్వాక్రా మహిళలకు లబ్ది చేకూరుతుందన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, షేక్.సజీలా, బాలసాని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెగా చెక్కు అందచేస్తున్న మేయర్, ఎమ్మెల్యే, తదితరులు